# ఆరిపిరి ప్రాణాలు

రచన: శ్రీ విజయ శ్రీ

'అయ్యగారూ! మీరు ధర్మప్రభువులు... దేశ సేవకులు..

అడిగినవారికి లేదనకుండా సహాయంచేస్తుంటారుట. మమ్మల్ని రక్షించండి. నాభర్తను కాపాడి నాకు పతి భిక్షపెట్టండి. 'కాదు'...'లేదు' అని మాత్రం అనకండి. మీరు దయచూడకుంటే ఎవరు చూడగలరు? నాభర్త రోగంతో బాధపడుతున్నాడు. ఈ దీనురాలపై దయ చూపండి బాబూ! పేదదాన్ని. భర్త తప్ప 'నా' అనే దిక్కులేనిదాన్ని. మీవద్ద పనిచేసి దొరికిన దేదో అని కాలంగడుపుతూన్న మాపై కాలం పగబూనింది. దేవుడు నిర్దయ జూపుతున్నాడు. మీరు కరుణింపకుంటే పిల్లలు తండ్రిలేని వారౌతారు. నాకున్న దిక్కుకూడా లేకుండా పోతుంది. నా జీవితం......చింపిన విస్తరిలా బజారున పడుతుంది. అయ్యో! బాబూ!! మీదయ...మీధర్మం.' అంటూ 'మల్లి' కుటుంబయ్య కాళ్ళపైబడి కంటినీటితో కడిగేలాసాగింది.

హిమఖండములనైనా కరగింపగల మల్లి వాక్కులు కుటుంబయ్య కఠినహృదయాన్ని కరిగింప లేకపోయాయి. అతని హృదయంలోని సంతోషం...ఆనందం...పురి విప్పిన మయూరిలా నర్తిస్తోంది. ఎన్నోరోజులుగా మల్లి యవ్వనంపై కన్నుంచి లొట్టలువేస్తున్న కుటుంబయ్యకు చక్కని అవకాశం లభించిందనుకుంటున్నాడు. ఆమెను ఎలా లోబరుచుకోవాలో...తనదారికి ఎలా తెచ్చుకోవాలో అని ఆలోచిస్తూ తన కామపిపాస దృక్కుల్ని మల్లిపై చిరపాడు.

పాతిక వత్సరాల యవ్వనం. కష్టాలతో కాయదేరిన శరీరం. చక్కని, చిక్కని విగ్రహపుష్టి...ఒంపులు అల్లిన అవయవాలు. జరిగిన దుస్తులనుండి, ఆమె యవ్వన శోభలు అగుపిస్తున్నాయి. వాటిపై ఆమెకు ఎలాంటి శ్రద్ధకూడా ఉన్నట్లు లేదు...

కుటుంబయ్య చూపులు ఆమె జరిగిన దుస్తులమధ్య లోని అవయవాల సొంపుల్ని అలకిస్తున్నాయి. అతని మౌనాన్ని చూచి ఆమె భయపడిపోతుంది. తన ఆశలు వమ్ములేవని ఎంతో ఆశించింది. తనకున్న ఆ ఆశకూడా నశించిపోతే! తన భర్తగతేమిటి!! ఇక ముందు ఆమె మనస్సు ఆలోచించ లేకపోయింది.

కుటుంబయ్య తన కాళ్ళపై ఆలనుంచిన మల్లి వెనక భాగపు ఎత్తులని తనివి తీరా అనుభవిస్తున్నాడు. నగ్నమైన ఆమె నడుము సౌందర్యం అతనిలోని కోరికల్ని విజృంభింప చేస్తున్నాయి.

రుద్దమై...ఆ డారిపోయి...బొంగురుపోయిన గొంతుకతో మల్లి...'బాబూ! మౌనం వహించారేం! ఎలా అంతా డబ్బు ఇవ్వాలనుకుంటున్నారా? మీ సహాయం మా పిల్ల పిల్ల తరంకూడా జ్ఞాపకముంచుకుంటాం, నాజీవితాంతం మీ యింట ఊడిగంచేసి, మీ ఋణం తీర్చుకుంటాను. బాబూ! సందేహించకండి. నా భర్త అక్కడ జీవన్మరణ సంధిలో కొట్టుమిట్టాడుతున్నాడు. డాక్టరు బాబువద్దకి వెళ్ళాను. ఆరువందల రూపాయలైతేనే కాని, మందివ్వనన్నాడు. ఇన్నిరోజులు తాను వాడిన మందులు వ్యర్థమయినవన్నారు. బాబు! మీరు కరుణామయులు...మాపై కరుణించండి.' ఇంక ముందుమాట్లాడలేక మల్లి బోరుమంది.

కుటుంబయ్య తన భావాల్ని తనలో చెలరేగే కోరికల జ్వాలల్ని కొంతసేపు ఊరుకొమ్మని,-కరుణాకలితమైన గొంతుతో......

'మల్లీ! నీ పరిస్థితి నేనర్థం చేసుకున్నాను. కాని, ఏకంగా నావద్ద యిప్పుడంత డబ్బులేదు. మరెవరినైనా యాచించు, నేనే చాలా కష్టాల్లో వున్నాను. ఎన్నికలకై చాలా డబ్బు ఖర్చుపోయింది. నీకు సహాయంచేయలేకపోతున్నందుకు నాకెంతో బాధకల్గుతుంది. నాహృదయంలో నీయెడ ఎంత జాలివుందో మాటలలో తెలియజేయలేకున్నాను... నా అసమర్థతకు..... నా నిస్సహాయతకు.

మల్లిమాటలు ఆయన్ని మధ్యలో నేలపాయి. 'బాబూ! మీరలా అనకండి.

'బాబూ! మీరలా అనకండి. నా పరిస్థితి తెలిసే అలా అంటున్నారా బాబూ? మీరే సహాయం చేయనంటే

Grams : "ANGUVILAS" Phone : 71
Regd. Numbers Estd. 1925
12700 & 149348

FOUNDAR

ANGUVILAS M. V MUTHIAH PILLAI

DINDIGUL

ANGUVILAS

M. V. MUTHIAH PILLAI FIRM

SCENTED TOBACCO

CHEWED WITH BETEL IN
EXCELLENT & TASTY

ANGUVILAS Scented Tobacco Stands foremost in india. If a little of this Scented Tobacco is chewed with Betel leaves, nut and Chunnam and spit out, it will go on refreshing your mind & Body.

ANGUVILAS, M. V. MUTHIAH PILLAI (FIRM)

SCENTED TOBACCO & CIGAR FACTORY.

DINDIGUL (South India)


మాకీ ప్రపంచంలో సహాయం చేయగలవా వారెవ్వరూ లేరు. దిక్కులేని మాపై కరుణ చూపించండి.' అంటూ అతని పాదములపై తన నుదురునానించి రుద్ధసాగింది.

ఆమె స్పర్శ వల్ల కుటుంబయ్యలో సంచలనంత తీవ్రతరం కాసాగింది. మల్లి భుజాలను చేతులతో చుట్టి లేవనెత్తి తనమోహపు చూపులు ఆమెపై చూపుతూ' మల్లీ! నీవింతగా ప్రాధేయపడుతూంటే నా హృదయం ఎంత నొచ్చుకొంటోంది. అయినా యింత కచ్చితంగా మాట్లాడుతున్నందుకు క్షమించు... లేదా కర్కశహృదయుడనుకున్నా పర్వాలేదు. నా సిద్ధాంతం ప్రకారం లాభంలేని చోట ఏ పెట్టుబడీ పెట్టను. నీకు తెలుసనుకుంటాను. ఏ వ్యాపారి లాభాన్ని ముందుగా తెలుసుకోందే పెట్టుబడిపెట్టడు. అందుగ్గాను నేను నీకిచ్చే పైసలకై...' సందేహిస్తూ మాట్లాడ్డం ఆపాడు.

'అనుమానించకండి బాబూ! ఒక్కో క్షణం యిప్పుడు నాజీవితంలో చాలా విలువైంది. మీ రెంత కర్ణకఠోరమైన మాటలు చెప్పినా వినేంత, శక్తి గుండె ధైర్యం నాకుంది. బాబూ!!

'మరి...మరి...నీ కిచ్చే పైసలకు...నీ...శ...రీ...రా...న్ని...నీ యవ్వనాన్ని నాకు...కఠినంగా చెబుతున్నందుకు నా...పై...'

ఆమె హృదయంలో ఒక్కసారి వేయి అగ్ని పర్వ

తాలు బ్రద్దలయ్యాయి...కుటుంబయ్య యింతటి ద్రోహి? నయవంచకుడా?? అతడు పలికే తీయనిపలుకుల్లో యింత కల్మషమా??? అతని హృదయంలో యింతటి నైచ్యత వుందా...యింతేసిదగా వుంటుందని ఎన్నడూ తన అయిదుసంవత్సరాల 'పనిమనిషి' కాలంలో చూడ లేదు...అనుకో లేదు...వినలేదు...ఛీ! ఛీ!!... ఇంత నీచుడా! అంటోంది మనస్సు, కాని, తనభర్త...మరణ శయ్య...కట్టుకోను గుడ్డలు...తిన తిండిలేనిపిల్లలు... అనాదులు...ఆమెలో ద్వైత్యభావ సంఘర్షణ బయలు దేరింది.

'బాబో! మీరింతగా నిర్దయులనుకోలేదు. మీరు చేసే సహాయానికి నా శీలాన్ని ఘణంగా కాంక్షిస్తున్నారు. ఏదైతే, భారత నారికి పరమపవిత్రమో! ఏ శీలమైతే హైందవ సాంప్రదాయానికి, హిందూ సంస్కృతికి నుకుటాయమానమో! స్త్రీ జీవితానికే అమూల్యమో!! అట్టి శీలాన్ని ధారపోయమంటున్నారు...శీలం నశించిన స్త్రీ జీవితం ఎందుకు? ప్రపంచంపై జీవించి లాభంలేదు బాబూ!! లాభంలేదు...

'మల్లీ! నన్ను నిందిస్తున్నావా? నా కోరికను వెలిబుచ్చాను. నీకు సహాయం అర్ధించావు. నా సహకారం అలాగైతేనే లభిస్తుంది. ఆలోచించుకో...అదిప్పుడు నన్ను తృప్తిపరచి నీ సొమ్ము తీసుకువెళ్లు.' నిక్కచ్చిగా పలికాడు కుటుంబయ్య.

♦ ♦ ♦ ♦

ఆమె కనులముందు ప్రపంచం తలక్రిందులు కాసాగింది. తను చిన్నతవంలో పెరిగినప్రదేశాలు...తనచరిత్ర. ప్రేమ...పెళ్ళి గతస్మృతులు ఒక్కొక్కటి కనులముందు ప్రత్యక్షమై, అదృశ్యమై పోతూన్నాయి...

రాత్రి...అందమైన చంద్రుడు కొండలమాటునుండి బయటకువస్తున్నాడు. అతనీతలంపై రేరాజు కాంతి చంద్రికలు ధవళకాంతులతో ప్రఫుల్లతను ఆపాదిస్తున్నాయి. ఏటిలోని నీటిలో చంద్రకిరణాలు సరళరేఖల్లో ప్రవేశిస్తున్నాయి. అలలు వెన్నెల వెలుగుల్లో వెండి రేకుల్లా మెరుస్తున్నాయి. అమానుష్యంగా గల-గల-పారుతోంది సెలయేరు...

ఏటిఒడ్డున ఓ జత—

యువకుడు యువతి అంకంపై తలనుంచి వెల్లకిలలో పడుకొని ఆమె కన్నుల పాపల్లో వెన్నెల వెలుగుల్ని ప్రతిఫలిస్తోంటే చూస్తూ తన్మయత్వం చెందుతున్నాడు. ఆమె అతని తలవెంట్రుకల్లో చేతివ్రేళ్ళనుంచి ప్రియంగా దువ్వుతోంది.

నీరస నిస్తబ్దత నలువైపులా వ్యాపించియుంది. చంద్రుడూ పైకెక్కివస్తున్నాడు. దూరానవున్న సరుగుడు చెట్లనుండి 'ఝుయ్ఁ' గాలి శబ్దిస్తూ వీస్తోంది.

'మల్లీ!' ప్రియంగా పిలచాడా యువకుడు,

'ఏం జగ్గూ!' అంటూ ప్రశ్నించింది మల్లిక.

'మల్లీ! ఈ వెన్నెల చూసావా ఎంత అందంగా వుంది. అటు చూడూ అంబరంలో వెండికొండల్లా ఎలా మెరసిపోతున్నాయో...ఆ మబ్బు తునకలు, అబ్బా! నేనెంత అదృష్టవంతుడిని, ఇంత చక్కని వాతావరణంలో ఇలా నీప్రక్క...' అంటూ ఆమె యేడపైచేతులుంచి ముఖాన్నిక్రిందకు వంచి పెదవులపై గాఢంగా చుంబించాడు.

'అబ్బ! ఏమిటా మోటుతనం' అంటూ అతని నుదుటిపై పెదవులుంచి కళ్ళలోకిచూస్తూ.' జగ్గూ! నిన్ను పొందటం నాభాగ్యంగా భావిస్తున్నాను. కాని, మనం యిలా రహస్యంగా కల్సిమెల్సి వుంటూ ఎన్నాళ్లని పెద్దవాళ్ళను మరపించగలం? జగ్గూ నాకెందుకో భయంగా వుంది. అటు మీనాన్నగారు గాని...యిటు మానాన్నగారుగాని...అంగీకరించేట్లు లేదు. ఏం చేయటం? ఏం పాలుబోవటంలేదు '

'మల్లీ! భయపడుతున్నావా! మనం ఎన్ని జన్మల నుండో భార్యాభర్తలం. అందుకే మనలో ఈ ఆత్మీయత...ఈప్రేమ... ఏమంటావు? సరి! యిక సమాజం దృష్ట్యా పెళ్ళా! కొన్ని రోజులాగితే, బాగా నేవుంటుంది. ఇంతలో నా బి. ఎ. పూర్తి అవుతుంది. తర్వాత నాన్నగారితో మాట్లాడి వీలైతే పెళ్ళిచేసుకుందాం. లేదా! ఇద్దరం కల్సి పట్నం చెక్కేద్దాం. అక్కడ ఏదైనా ఉద్యోగం సంపాదించుకుంటే మనజీవితం చక్కగా సాగకపోదు.' అన్నాడా ఇరవై రెండేళ్ళ యువకుడు.

'కాని, జగ్గూ! మానాన్న నాకు సంబంధాలు చూస్తున్నారు. ఇక్కడకే ఎన్నో సంబంధాలు విరగ్గొటాను. అన్నిటికి నేను అడ్డంకులు వేయడం గమనించి నాన్న తనే సంబంధం నిశ్చయించి బలవంతంగా పెళ్ళిచేయదలచుకున్నాడు. జగ్గూ! జీవితంలో నిన్ను పొందలేనేమో

నన్ను భాధ నన్ను క్రుంగదీస్తుంటుంది,' అంటూంటే ఆమె కళ్ళు అశ్రుపూరితులయ్యాయి.

'మల్లీ! అంత బాధపడుతున్నావా? సరే! అలాంటి అవాంతరమే వస్తే ఓ గీత పారెయ్. రెక్కలు కొట్టుకొనివచ్చి నీ ఎదుట వాలి...నిన్ను రక్షించుకుంటాను. సరేనా!!' అంటూ పొదుపుగా ఆమెను తన కౌగిలిలో చేర్చి కన్నీళ్లు తుడిచి ముఖంపై ముద్దుల వర్షం కురిపించాడు.

ఈ సంఘటన జరిగిన వారంరోజులకు అవసరంపై పొరుగూరు వెళ్ళిన మల్లిక తండ్రి ఓ సంబంధం నిర్ణయించుకుని వచ్చాడు, ఆ విషయం భార్యతో 'అబ్బాయి పట్నంలో వకీలు కోర్సుచతువుతున్నాడు. బుద్ధిమంతుడు ఆస్తికేం కొదువలేదు. వారంరోజుల్లో పెళ్ళిచూపులకు రాగలరు.' అని చెబుతూంటే చాటుగావుండి మల్లిక వింది. ఆమె హృదయం భయంతో కంపించిపోయింది.

ఓ నేట కార్డు ముక్క వెం తీసి జగ్గూకు రాసింది. అతనిరాకకు నిరీక్షణ సాగించింది.....పెళ్ళి ఫుల అంతుముగిసింది. వచ్చినవారందరికి ఘనసత్కారాలు జరిగాయి. వారికి పిల్ల నచ్చింది.....పెళ్ళిముహూర్తం కూడా వారంరోజుల లోపునే నిశ్చయించుకున్నారు... మల్లిక తన హృదయ భాధల్ని ఎవరితో చెప్పుకో లేదు. ఆమె అభిప్రాయాల్ని మన్నించేవారు ఎవరూ లేరు. బలిపశువులా తల్లిదండ్రులు చేయమన్నదాన్ని తూచా తప్పకుండా చేయసాగింది.

పెళ్ళిచూపులరాత్రి_జగ్గూ పట్ననుండి ఉరుకులు_పరుగులపై పల్లెకు చేరుకున్నాడు_ఆ సంగతి తెల్సి మల్లిక అతన్ని కల్సుకుంది. ముచ్చటించుకున్నారు. 'రెండు ప్రేమపక్షులు' గూడువదలి ప్రపంచలోకి వచ్చాయి.

ల్లికను పట్నంలోవుంచి, జగ్గు తండ్రితో ముచ్చటింపను చంటిగ్రామం చేరుకున్నాడు. వంచుకుని చూసి, తండ్రి




SELEKT
సెలెక్ట్
CENTRIFUGAL
PUMPS



* ఎక్కువకాల మన్నిక.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్ఠమైన తయారి.
* ఖర్చులో తక్కువ.
* గ్యారంటి గలది.

★

PHONE : 24548

Manufacturers :-
CHITRA INDUSTRIES
TRICHY ROAD,
SINGANALLUR : : COIMBATORE-5.

ఉద్రేకపడయాడు.తను పెంచినదానికి విలువలేకుండా చేశాడన్నాడు. తనశతృకూతురును అమ్మితీసుకొని పారిపోయి తలవంపులు తెచ్చావన్నాడు.చివరకు దాన్ని వదలనట్లైతే, నీవు నాకుమారుడివికావు నేను నీతండ్రిని కానని ముఖంగా చెప్పేశాడు.

జగ్గా పట్నం చేరుకున్నాడు–చిన్నగది అద్దెకు తీసుకుని రిజిష్ట్రారు వారి ఆఫీసులో పెళ్లి అయిందనిపించి సంసారం ప్రారంభించాడు. జగ్గా చదువు ఆగిపోయింది. ఉద్యోగంపై ప్రయత్నాలు సాగించాడు. కాని, ఎక్కడా ఎవరూ దయజూపలేదు.

ఆన్వేషణలోనే రెండు సంవత్సరాలు గడించాయి.

కనీసం కూలీకూడా చేతకాలేదు; చిన్ననాట్నుంచి సుకుమారంగా పెరిగిన జగ్గాకు, వచ్చిన డబ్బు పూర్తయింది. పట్నం వదలి మామూలు బస్తీ చేరుకున్నారు. దురదృష్టం వారి వెన్నంటే వచ్చింది. అక్కడా ఏ పని దొరకకుండా పోయింది. అదివరకే మల్లిక ఓ మగ శిశువును ప్రసవించింది. మళ్ళీ గర్భవతి. వారు కన్న కలలన్నీ కల్లలయ్యాయి. ఆకాశ హర్మ్యాలు నేలమట్టమయ్యాయి.

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ కాలం గడుపుతూండేవాడు జగ్గు. ఇక్కడకు చేరుకున్న తర్వాత జగ్గా అడవికి వెళ్ళి కట్టెలు తేవటం ప్రారంభించాడు మల్లిక నాలుగిళ్లలో పనికి కుదిరి 'మల్లి'గా మారింది. జగ్గాకు స్నేహితులందరూ పనిలేనివాళ్లు, పోలాయీగాళ్లు కొందరు. దానితో అతని జీవనవిధానమే మారిపోయింది. దుర్వ్యసనాలు ఒంటబట్టాయి. తను సంపాదించిన డబ్బు తనే ఖర్చుచేసుకుని, చాలకపోతే మల్లిని బాధించడం ప్రారంభించాడు.

మల్లి ఎన్నడూ అతని చర్యలకు బాధపడేదికాదు. జగ్గా జీవిత నాశనానికి తానే బాధ్యురాలుగా భావించేది. అందుకే తనని ఎంత బాధించినా కించిత్తయినా వ్యధను ప్రదర్శించేదికాదు. జగ్గాను ఎంతో ప్రేమతో చూసుకునేది. తనకు వచ్చిన సంపాదనతోనే కాలం వెళ్ళమారుస్తోంది...కాని, చెడు గుణాలు ఒంట పట్టించుకున్న జగ్గా ఆరోగ్యం కాస్తా దెబ్బతింది...ప్రైవేటు డాక్టరు డబ్బు తీసుకుని మందులిచ్చేవాడు ... నంతరం కొంతకాలం వారి పరిస్థితులు చూసి, ఊరికే యిచ్చాడు ...కాని రోగం తగ్గుముఖం పట్టలేదు. జగ్గా పూర్తిగా మంచంలోనుండి లేవటమే లేదు. అతని ప్రాణం కాపాడాలని మల్లి ... తాపత్రయం...తన...ఆశల...భవనం... ఆశయాల మేడ...కూలిపోవటానికి సిద్ధంగా వుందని భావిస్తోంది. కుటుంబయ్య సూచించినదానితో ఆమె ముందు పెద్ద సమస్య నిలచింది.

♦ ♦ ♦ ♦

శీలమిచ్చి భర్త ప్రాణాలు కాపాడుకోవడమా? శీలం నిల్పుకొని భర్తను బలి యివ్వడమా?? ఎటూ తేల్చుకోలేకపోయింది. పిచ్చిగా...వెఱ్ఱిగా కుటుంబయ్య ముఖంలోకి చూడసాగింది.

చివరకు ఓ నిర్ణయానికి వచ్చింది___

'బాబూ! మీకు కావల్సింది ఈ మాంసం ముద్దకదూ? తీసుకోండి...అనుభవించండి...ఈ శరీరం నా జగ్గా ప్రాణాలు నిలిపితే చాలు...అతని ప్రాణాలకంటే విలువైందికాదు నా శరీరం...నా మానాన్ని అర్పించయినా ...నా భర్త ప్రాణాలు రక్షించుకుంటాను,' అంటూ దృఢంగా పల్కింది.

రాయి హృదయంగల కుటుంబయ్య హృదయం కరిగింది. మల్లిక పరిస్థితు లర్థంచేసుకున్నాడు. తన తుచ్ఛ కోరికలను కాలదన్నాడు. వెంటనే మల్లిక పాదాలమీద పడి క్షమాపణ కోరుకున్నాడు.

వణుకుతూన్న చేతులలో డ్రాయరునుండి చేతికివచ్చినన్ని పచ్చ నోట్లు తీసి మల్లికవేపు చూపాడు.

అతని చేతిలోని నోట్లను అదనా చూసి, గబుక్కున అందుకొని పిచ్చిపట్టినదానిలా బయటకు పరుగెత్తింది...

ఎగరుసూ పరిగెత్తుతూవచ్చి గుడిసె బయటినుండే 'జగ్గూ! నే వచ్చాను...డబ్బు దొరికింది జగ్గూ!! నిన్ను కాపాడుకుంటాను. నా ప్రాణాల్ని దారపోసి అయినా నీ ప్రాణాల్ని రక్షించుకొంటాను ..' అంటూ లోనికి ప్రవేశించింది.

చిరిగిన చాపపై ఎదురుగా కనబడిన భయంకర దృశ్యం ...ఆమె నవ నాడులను కృంగదీసింది...'జగ్గూ!' భయంకరంగా అరచి కట్టెలావున్న జగ్గా శరీరంపై వ్రాలిపోయింది...ఆమెలో చలనం స్తంభించిపోయింది .. గుప్పిట నుండి జారిన రూపాయల నోట్లు జగ్గా శరీరంపై చెల్లాచదరుగా పడ్డాయి.

ఇద్దరు పిల్లలు లోన ప్రవేశించి 'అమ్మా! అమ్మా!! నిదరపోతున్నావా?' తట్టుతూ పిలవసాగారు. ఎంతకూ పలకక ఏడుపు లంకించుకున్నారు.

పాపం తల్లిదండ్రులు మరణించారని...అవి ప్రాణం లేని శరీరాలని...ఆ పసి హృదయాలకేం తెలుసు?